TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 147 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, ఏప్రిల్ 27, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

- మూడోసారి మోడీనే గెలిపించాలి
- పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు




**పోరుబందర్, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):**

వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రదానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.

# నవరత్నాల పేరుతో నవ మోసాలు

### నేరాలు, ఘోరాల్లో జగన్‌ది పిహెచ్‌డి
### వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం
### బ్యాండేజి తీయడంతో బండారం బట్టబయలు
### పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
### విద్యా,ఉద్యోగ రంగాలకు పెద్దపీట వేస్తాం
### నెల్లూరు ప్రచారంలో చంద్రబాబు హామీ

**నెల్లూరు,ఏప్రిల్27(పీపుల్స్ మోటివేషన్) :**

నేరాలు, ఘోరాలు, అరాచకాల్లో సీఎం జగన్ రెడ్డి పీహెచ్డీ చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మనల్ని మనం కాపాడుకోవాలంటే అందరం కర్రలు చేతపట్టి రోడ్ల మీదకి రావాలని పిలుపునిచ్చారు. రాతియుగం పోవాలి, స్వర్ణయుగం రావాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం.. వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం సృష్టిస్తుందని చంద్రబాబు విరుచుకుపడ్డారు. నెల్లూరుపాళెం కూడలిలో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు.




## దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు

- దయనీయంగా బడుగు బలహీనవర్గాల బతుకులు
- సిఎం జగన్‌కు షర్మిల సంచలన లేఖ

**అమరావతి, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు విపరీతంగా జరుగుతున్నా చర్యలు లేవని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఘనత వహించిన మీ ఏలుబడిలో బడుగు బలహీనవర్గాల బతుకులు దయనీయంగా మారాయని, జీవన ప్రమాణాలు కూడా అధ్వానంగా ఉన్నాయన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు సంచలన లేఖ రాశారు. ఇదీ నీ పాలన అంటూ జగన్ పాలనా తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో బలహీనవర్గాల జీవన ప్రమాణాలు అత్యంత దారుణంగా ఉన్నాయన్నారు. శనివారం నాడు ఈ మేరకు ఆమె లేఖ రాశారు. వారికి రాజ్యాంగపరంగా దక్కాల్సిన హక్కులకు కూడా దిక్కులేని పరిస్థితి మీ పాలనలో ఎదురవుతోంది. నిధులు దారి మళ్లించి బ్జడెట్ పరంగా 'ఉప ప్రణాళిక'ని మంట గలిపారు.



మీరొచ్చేదాకా కొనసాగుతున్న 28 పథకాలు, కార్యక్రమాలను నిర్దయగా, నిర్లక్ష్యంగా నిలిపివేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు జరుగుతున్నా.. దాష్టీకాలు పెరుగుతున్నా పట్టనట్లే ఉన్నారు. వాటిని నివారించి వారిని కాపాడే నిర్దిష్ట చర్యలు లేవు. ప్రధానంగా వారికి రక్షణ లేదు. పైగా, ఇలా దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న వారిలో ఎక్కువమంది మీ పార్టీకి చెందిన పెత్తందార్లు, మోతుబర్లు, రౌడీ మూకలే! ఉన్నారు.' అంటూ జగన్ పాలనా తీరుపై షర్మిల ధ్వజమెత్తారు.ఎక్కడ అవకాశం దొరికినా.. వేదికెక్కి ప్రసంగించినా 'నా ఎస్సీలు, నా ఎస్టీలు' అంటూనే వారిని వంచించారు. మేలు చేయకపోగా కీడు చేస్తున్నారు. దళితులపై చేసిన దాష్టీకాలకు, నేడు కోర్టులో శిక్షపడ్డా ఆయనను అందలం ఎక్కించాలని సిగ్గు, సంస్కారం వదిలేసినా మీ నాయకత్వానికే చెల్లుతుంది. ఇప్పుడు కూడా మీ పార్టీలోని దళిత నాయకులు, ఏరుదాటి తెప్పతగలేసే మీ బరితెగించిన వాలకాన్ని తట్టుకోలేక ఎలా బయటకు వస్తున్నారో వేరే చెప్పాలా ముఖ్యమంత్రిగారు!' అంటూ జగన్ తీరుపై నిప్పులు చెరిగారు షర్మిల. 'పేదలు పెత్తందార్లకు మధ్య క్లాస్ వార్' అంటూనే కడు పేదలైన ఎస్సీ ఎస్టీలు కోలుకోలేని విధంగా మీరు దెబ్బతీశారు. ఇంత అన్యాయమా? అన్ని విధాలా అన్యాయానికి గురవుతున్న ఎస్సీ ఎస్టీలకు సత్వరం విముక్తి కలిగించండి! 'కన్న తల్లే దయ్యమైతే తొట్టెల కట్టే స్థలం లేదన్న' సామెత చందంగా.. ప్రభుత్వమే పగబట్టినట్టుండటం.. దళిత గిరిజన వర్గాల వంచనకు నిలువెత్తు నిదర్శనం. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జరిగిన అన్యాయానికి క్షమాపణలు కోరండి. ఇకపై ఏ వివక్షా లేకుండా, తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని మాటివ్వండి. వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యల్ని తక్షణం చేపట్టండి. బాధ్యత కలిగిన రాజకీయ పక్షంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఇదే మా డిమాండ్!' అని లేఖలో తనదైన శైలిలో జగన్‌పై విరుచుకుపడ్డారు.



## ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

- నవరత్నాలతో పేదలకు సంక్షేమం అందించా
- 99శాతం హామీలు అమలు చేసిన ఘనత మాది
- అదే లక్ష్యంతో మరింత మేలు చేసేలా ముందుకు
- పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని సంక్షేమాల అమలు
- మేనిఫెస్టో అంటూ పరమపవిత్ర గ్రంధం
- పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేసిన జగన్

2

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- గుజరాత్‌కు చెందిన ముగ్గురు మహిళలు మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):**

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంద. ఈ ప్రమాదంలో గుజరాత్‌కు చెందిన ముగ్గురు మహిళలు మృతి చెందారు. వీరి కారు సౌత్ కరోలినాలోని గ్రీన్‌విల్లే కౌంటీలోని బ్రిడ్జ్ మీదకు రాగానే అదుపు తప్పి బ్రిడ్జి మీద నుంచి 20 అడుగుల పైకి ఎగిరి ఎదురుగా ఉన్న చెట్లను ఢకొ?ట్టిడంతో ఈ ప్రమాదం జరిగినట్లు చీఫ్ డిప్యూటీ కరోనర్ మైక్ ఎల్లిస్ మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనలో గుజరాత్‌లోని ఆనంద్ జిల్లాకు చెందినటువంటి రేఖాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మనీషాబెన్ పటేల్ మృతి చెందారని.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు ఇబ్బందులు

- మాయమాటలతో అధికారంలోకి వచ్చారు
- అవిర్భావ సభలో ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):

కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మాయమాటలు చెప్పి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణకు నష్టం జరిగిన ప్రతిసారి బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేసిందని చెప్పారు. ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తి చేసి ప్రజలను కేసీఆర్ చైతన్యపరిచారని తెలిపారు. అంగబలం, అర్ధబలం కలిగిన ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి నిలబడ్డారని చెప్పారు. తెలంగాణ వాదాన్ని అణిచవేయాలన్న ప్రతిసారి ఉద్యమం మరింత ఉధృతం చేశారన్నారు. తన పదవులను గడ్డిపోచలుగా వదిలేసి ప్రజల్లో చర్చపెట్టి తెలంగాణ వాదాన్ని గెలిపించారన్నారు. జలదృశ్యం నుంచి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు, అణచివేతలు, అనుమానాలు ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. 23 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ ఎన్నడూ ఎత్తిన జెండా దించలేదని, పట్టిన పట్టును విడువలేదని చెప్పారు. గులాబీ జెండానే గులాంగిరీని అంతం చేసి తెలంగాణను తెచ్చిపెట్టిందని వెల్లడించారు. పదేండ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించిందన్నారు. ఈ ఘనత ముమ్మాటికీ గులాబీ జెండాదేనని చెప్పారు. ఆత్మగౌరవంతో బతికే జాతి తెలంగాణ జాతి అని వెల్లడించారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడల్లా ధిక్కార స్వరమై నిలిచిందని పేర్కొన్నారు. ఇప్పుడు మరోసారి ప్రజలకోసం ప్రజా ఉద్యమం చేసేందుకు బీఆర్ఎస్ సంసిద్ధమైందని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా సిద్దిపేటలో పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ లేకుంటే తెలంగాణ



వచ్చేది కాదని చెప్పారు. మన పథకాలను బీజేపీ కాపీ కొట్టిందని విమర్శించారు. అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శంగా ఉంటే.. తిట్లలో రేవంత్ రెడ్డి ఆదర్శంగా ఉన్నారని చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. నాడు ఓటుకు నోటు, నేడు దేవుళ్లపై ఒట్లు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. హామీలు అమయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

# నవరత్నాల పేరుతో నవ మోసాలు

- నేరాలు, ఘోరాల్లో జగన్‌ది పిహెచ్‌డి
- వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం
- బ్యాండేజి తీయడంతో బండారం బట్టబయలు
- పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- విద్యా,ఉద్యోగ రంగాలకు పెద్దపీట వేస్తాం
- నెల్లూరు ప్రచారంలో చంద్రబాబు హామీ

నెల్లూరు, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):

నేరాలు, ఘోరాలు, అరాచకాల్లో సీఎం జగన్ రెడ్డి పీహెచ్డీ చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మనల్ని మనం కాపాడుకోవాలంటే అందరం కర్రలు చేతపట్టి రోడ్ల మీదకి రావాలని పిలుపునిచ్చారు. రాతియుగం పోవాలి, స్వర్ణయుగం రావాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం.. వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం సృష్టిస్తుందని చంద్రబాబు విరుచుకుపడ్డారు. నెల్లూరుపాళెం కూడలిలో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ నవరత్నాలు.. నవమోసాలు అయ్యాయని దుయ్యబట్టారు. 'గులకరాయితో హత్యాయత్నం చేశానని నాపై నింద వేశారు. కోడి కత్తి కేసులోనూ ఇలాంటి ఆరోపణలే చేశారు. బ్యాండేజ్ తీయకుండా డ్రామాలు చేద్దామని జగన్ అనుకున్నారు. అందరూ హేళన చేయడంతో ఇవాళ బ్యాండేజ్ తీసేశారు. గాయం కపడిందా?' అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఈ సభలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. నెల్లూరుపాళెం కూడలి జనసంద్రంగా మారింది.కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆత్మకూరు పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో సైకో జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి తప్పించి ఎవరూ బాగుపడలేదన్నారు. ఒక నాయకుడికి పరిపాలన దక్షత ఉండాలన్నారు. సంపద సృష్టించాలి.. కానీ ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేయకూడదని హితవు పలికారు. తెలుగు జాతికి, తెలుగువారికి, రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన వ్యక్తి.. ఈ సైకో జగన్ అని విమర్శించారు. జాబు రావాలంటే బాబు రావాలి, గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలన్నారు. చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ అని చెప్పారు. అభివృద్ధి జరిగితే సంపద పెరుగుతుందన్నారు. సంపద పెరిగితే ఆదాయాలు పెరుగుతాయని.. ఆర్థిక వ్యవస్థలో ఇదో రహస్యమని వివరించారు. జగన్ అస్సలు చదువుకున్నారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో మన భూములు, ఆస్తులకి రక్షణ లేదన్నారు. బ్రిటీషు కాలం నుంచి వచ్చిన చట్టాలని, రికార్డులని మార్చేశారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మీరు కొట్టే దెబ్బ అదిరిపోవాలి. సీనియర్ నేత, అనుభవం ఉన్న వ్యక్తి,.. జిల్లాను అభివృద్ధి చేసిన వ్యక్తి ఆనం రామనారాయణరెడ్డి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి రాజకీయం, డబ్బులు అవసరం లేదు. తాను సంపాదించిన డబ్బు ప్రజల కోసం ఖర్చుపెట్టారు. పోటీకి ఎవరిని పెట్టారో చూశారా? ఆ వ్యక్తిని ఎప్పుడైనా చూశారా? ఏమైనా అభివృద్ధి చేశారా? సోమశిల డ్యాం, కండలేరు డ్యాంని నిర్మించి డెల్టాని సుస్థిరత చేసిన వ్యక్తి ఎన్టీఆర్, టీడీపీ. నెల్లూరు జిల్లాలో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయంటే, అది ఎన్టీఆర్ పుణ్యం. ఇక్కడో ఎమ్మెల్యే ఉన్నాడు... దోచుకోవడం తప్పించి అభివృద్ధిపై శ్రద్ధ లేదు. మరో మంత్రి ఉన్నాడు... ఆయనకు గనుల మీదే దృష్టి. కరోనా సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే... రైతులు కష్టించి పంటలు పండించారు. ధాన్యం అమ్మకాల్లోనూ దోచుకున్నారు. రైతులకు ఏడాదికి రూ.25వేలు ఇస్తాం. వ్యవసాయంలో యాంత్రీకరణ తీసుకొస్తాం. పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. నదులను అనుసంధానం చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'ఇవాళ వైసీపీ మేనిఫెస్టో విడుదల చేస్తే, రైతులకు సంబంధించి ఒక్క పథకం లేదు. మద్యపాన నిషేధం చేస్తానని చేశారా?... మద్యం మీదా దోచుకుంటున్నారా? లేదా? మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగుతానని అన్నాడు. సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నాడు. మహిళల తాళిబొట్లు తెంచేశాడు. గులకరాయి డ్రామా బయటపడింది. అందరూ బ్యాండ్లు పెట్టుకుంటున్నారు. గులకరాయితో హత్యాయత్నం చేశారంటారు. కోడికత్తిని గుచ్చారంటారు. బాబాయిని గొడ్డలితో నరికి చంపుతారు. ట్యాంకులో నీళ్లుంటే ట్యాపుల్లో నీళ్లొస్తాయి. రూ.14 లక్షల కోట్లు అప్పు చేశాడు. ఒక్కొక్కరి నెత్తిన రూ.8లక్షల అప్పు పెట్టాడు. ఇసుక, గంజాయి, ఎర్రచందనం, మైనింగ్ కుంభకోణాలు... నాపైన ఎవరైనా కేసులు పెట్టారా? నేను తప్పులు చేశానా? అడ్డొచ్చిన వారిని నరికేస్తారా? ఇప్పుడేమో మేము శత్రువులంటున్నారు. రాజకీయ ప్రత్యర్థులు, వైసీపీకి ఓట్లు వేయని వారు శత్రువులా? మళ్లీ పాత రాష్ట్రం రావాలంటే... గంజాయి, డ్రగ్స్ పోవాలంటే ఈ ఎన్నికల్లో కూటమి గెలవాలి. మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేస్తా. పది రోజులు మీరు పనిచేయండి... మీ భవిష్యత్తుకి బంగారు బాటలు వేసే బాధ్యత నేను తీసుకుంటా' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం రాగానే అంగన్‌వాడీలు, హోంగార్డులు, ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. సీఎం జగన్ రూ.14 లక్షల కోట్లు అప్పు చేశారు. పోలవరాన్ని పూర్తి చేస్తానని చెప్పి.. గోదావరిలో కలిపారు. వారంలోగా సీపీఎస్ రద్దు చేస్తానన్న హామీ నెరవేరిందా? రాష్ట్రంలో ఉత్తరకొరియా పరిస్థితి నెలకొంది. ఉద్యోగాలు ఇస్తామనే హామీ వైకాపా మేనిఫెస్టోలో లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే తొలి సంతకం డీఎస్సీ పైనే. ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం చేస్తా. తల్లికి వందనం కింద ప్రతి పిల్లవాడికి ఏటా రూ.15 వేలు ఇస్తా. ఆత్మకూరు సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. వచ్చే ఎన్నికల్లో మీ జీవితాలు మార్చే బటన్ నొక్కండి. రాష్ట్రంలో దొంగలు పడ్డారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. ఈ ఎన్నికలు మన భవిష్యత్‌ను మార్చబోతున్నాయి. మేం వస్తే అభివృద్ధి.. వైకాపా వస్తే అరాచకం. మా పాలన స్వర్ణయుగం.. వైకాపా పాలన రాతియుగం. సీఎం జగన్ ఇవాళ చేతులెత్తేశారు. వైకాపా మేనిఫెస్టోతో పోలిస్తే.. మా మేనిఫెస్టో సూపర్ సక్సెస్. చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్. నేరాలు, ఘోరాలు చేయడంలో జగన్ పీహెచ్‌డీ చేశారు. వైకాపా మేనిఫెస్టోలో రైతులకు ఏమీ చెప్పని దుర్మార్గుడు జగన్. తమ మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని అన్నారు. అందులో హామీలను నెరవేర్చారా?మద్య నిషేధం చేస్తానన్న హామీ ఏమైంది? స్వార్థం కోసం మహిళల తాళిబొట్లు తెంపేసిన వ్యక్తి జగన్' అని చంద్రబాబు విమర్శించారు.

## 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైసీపీనే

- పేదవాడి జీవన ప్రమాణాలకు అనుగుణంగా మేనిఫెస్టో
- మంత్రి బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):

మేనిఫెస్టోలో ఉన్న 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైసీపీనే అని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. దేశ రాజకీయాల్లో ఏ పార్టీ ఇంత పెద్ద మొత్తంలో మేనిఫెస్టోని అమలు చేయలేదన్నారు. చంద్రబాబు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విరుచుకుపడ్డారు.డ్వాక్రా మహిళలకు కూడా బకాయిలను చెల్లించామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సీఎం జగన్ రాజధాని అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టారని వివరించారు.ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అధికార వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. శనివారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ మేనిఫెస్టోపై మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. పేద వాడి జీవన ప్రమాణాలకు అనుగుణంగా తమ మేనిఫెస్టో ఉందని అన్నారు. మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని తమ నాయకుడు జగన్ చెప్పారన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడులాగా వారి మేనిఫెస్టో పేరుతో తాము దగా చేయమన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయంపై ఈ ఐదేళ్లు ఫోకస్ పెట్టామని ఉద్ఘాటించారు. వచ్చే ఐదేళ్లు కూడా వాటిపై దృష్టి పెడతామన్నారు. విశాఖపట్నాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాల నేది సీఎం జగన్ కల అని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోనే రిఫరెండంగా తీసుకుంటున్నామన్నారు. రూ. 25 వేల లోపు జీతం ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నవరత్నాలు అందించడం శుభపరిణామమని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

## మోసపూరిత కాంగ్రెస్‌ను గద్దె దించేవరకు పోరు

- ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

నల్లగొండ, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):

బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రజల గోసకు కారణమైన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు పిల్ల మూకలు ఓ లెక్క కాదన్నారు. నల్లగొండలో పార్టీ నాయకులు కోటిరెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్ర నాయక్‌తో కలిసి బీఆర్‌పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

- భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం
- తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కెటిఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):









విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించి, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని స్పష్టం చేశారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆదివారం । ఏప్రిల్ । 28 । 2024



## రైస్ మిల్లు గృహప్రవేశ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండల పరిధిలో రంగాపురం గ్రామానికి చెందిన పరమేశ్ శనివారం నూతన గృహప్రవేశం, రైస్ మిల్ ప్రారంభోత్సవానికి,వనపర్తి తూడిమేగా రెడ్డి, రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు రంగాపురం రామచంద్రారెడ్డి, గ్రామ చీర్ల శేఖర్, రైస్ మిల్లుల సంఘం ఉపాధ్యక్షులు పరమేష్ , చిలుకూరి రాఘవేందర్, ప్రకాష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నా మొదటి ఓటు గౌరు చరిత రెడ్డికే: యువత




**ఓర్వకల్లు, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామానికి చెందిన యువత శనివారం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ మళ్లీ జగన్ సీఎం అయితే రాష్ట్రం మరో బీహార్ అవుతుందని విమర్శించారు. యువతకు స్ఫూర్తి చంద్రబాబు అని యువత మొదటి ఓటు చంద్రబాబుకు వేస్తామని ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ , హుసేనాపురం ముస్లిం మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా, అన్వర్ భాష, షాషావలి తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డగా ఆదరించి గెలిపించండి..

- నంద్యాల జిల్లా అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాం
- డాక్టర్. బైరెడ్డి శబరి



**నంద్యాల, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల తెలుగుదేశం పార్టీ లోక్ సభ అభ్యర్థిగా తాను, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ లు పోటీ చేస్తున్నామని, ఆడబిడ్డగా ఆదరించి ఎంపీ గా గెలిపించాలని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి కోరారు. శనివారం నంద్యాల పద్మావతీ నగర్ లో కాటన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నెరవాటి నందబాబు ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి, టీడీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాజకీయ కుటుంబాలనుంచే నేను, ఫరూక్ లు వచ్చామని, రాజకీయ వ్యాపారం కాకుండా మా రెండు కుటుంబాలు ప్రజాసేవ చేస్తున్నాయని, మా నాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రాయలసీమ అభివృద్ధికి అలుపెరుగనిపోరాటం చేస్తున్నారని వివరించారు. తాను వైద్య విద్య పూర్తి చేసి కర్నూలులో డయాగ్నటిక్ సెంటర్ ప్రారంభించి వేల రూపాయల విలువగల వైద్య పరీక్షలు నిరుపేదలకు ఉచితంగా అందించానని, గిరిజన గూడెంలలో, దళిత కాలనీలలో మెగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన మందులు కూడా పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శిగా, నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షురాలుగా పనిచేశానని, జిల్లాపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని, తనను ఎంపీ గా గెలిపిస్తే నంద్యాల పార్లమెంట్ పరిధిలో ని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి కృషి చేస్తానని బైరెడ్డి శబరి అన్నారు. అనంతరం నెరవాటి నందబాబు బంధువులు, మిత్రులు ఎన్ఎం డి ఫరూక్, బైరెడ్డి శబరి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో భాగంగా చరితమ్మకు గ్రామాలలో ఘన స్వాగతం పలుకుతున్న కే మార్కాపురం, బస్తిపాడు, పర్ల గ్రామాల ప్రజలు









**కల్లూరు, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

కల్లూరు మండలం కే మార్కాపురం, బస్థిపాడు , పర్ల గ్రామల లో ఎన్నికల ప్రచారం లో బాగంగా గ్రామలలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటూ గత టిడిపి ప్రభుత్వంలో గ్రామాలలో చాల అభివృద్ధి పనులు జరిగాయని,ఇప్పుడు ఉన్న వైసిపి ప్రభుత్వం ఏ అభివృద్ధి పనులు చేయలేదు అని, వైసీపీ నాయకులు కార్యకర్తలు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యమని,అంతేకాకుండా ముస్లిం మైనార్టీలకు కూడా వైసిపి ప్రభుత్వం మోసం చేసింది అని,మైనారిటీలకు వచ్చే నిధులు కూడా మంజూరు చేయలేని స్థితి లో ఈ వైసిపి ప్రభుత్వం ఉంది అని మండిపడ్డారు,వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యే,ఎంపీ లకి రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, గ్రామ అభివృద్ధికి నాంది పలుకుదాం అని ప్రజలకు వివరిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో కే మార్కాపురం గ్రామానికి చెందిన వైసిపి ముఖ్య నాయకుడు లక్ష్మిరెడ్డి తో పాటు పలు కుటుంబాలు గౌరు చరిత రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు,కే మార్కాపురం గ్రామ నాయకులు పాండు నాయుడు,రామ నాయుడు, బస్తిపాడు గ్రామ నాయకులు రాజు,సురేష్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి రాజు,శివ రమి రెడ్డి,లక్ష్మన్న,ప్రతాప్ రెడ్డి,కురువ పెద్దన్న,బందే నవాజ్,శేఖర్, పర్ల గ్రామ నాయకులు ఎంపీటీసీ మేకల శేషన్న,రామ గిడ్డయ్య, మహానంది,మండల నాయకులు మాజీ ఎంపీపీ వాకటి మాధవి, మాధేష్,తడకనపల్లి సర్పంచ్ సహారాబీ,కల్లూరు మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ యన్వి రామకృష్ణ,సల్కాపురం దేవేందర్ రెడ్డి, ఉలిందకొండ ఇవీ రమణ,బొల్లారం రాజేంద్ర ప్రసాద్ నాయుడు, పెద్దపాడు చిన్న బీచు పల్లి, దొడ్డిపాడు మహబూబ్ భాష, జనసేన నాయకులు బజారన్న,సలాం మరియు టీడీపీ బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తల్లి కోసం తనయుడు ప్రచారం..

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు గౌరు జనార్ధన్ రెడ్డి 27 వ వార్డ్,అబ్బాస్ నగర్ లో మరియు 26 క వార్డ్ దేవ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బాబు షూరిటీ భవితకు గ్యారెంటీ అని భరోసా ఇవ్వడంతో పాటు బాబు పథకాలను అర్థమయ్యే విధంగా ప్రజలకు వివరించి చెప్పారు. అందరూ తమ అమూల్యమైన ఓటును మంచి కోసం వినియోగించాలని.. పాణ్యం ప్రగతి కావాలి అంటే చరితమ్మకు ఓటు వేసి గెలిపించాలి అని పాణ్యం యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,పాణ్య%శీ% వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, కేతురు మధు,చరణ్ యాదవ్, విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షుడు శ్రీ రాములు, బీసన్న, గోపి, రవి, సతీష్, వీరేంద్ర కుమార్ మరియు టీడీపీ బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉండవలసిన ప్రభుత్వమే గుదిబండలా మారింది: ఫిరోజ్





**నంద్యాల, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలోని 11వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ శనివారం పర్యటించారు. ప్రజలకు అండగా ఉండవలసిన ప్రభుత్వమే గుదిబండలా మారిందని ఆయన విమర్శించారు. అధికారంలోకి రాకముందు పేదలను ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు బాదుడే బాదుడు అంటూ అన్ని వర్గాల ప్రజలపై ఆర్థిక భారం మోపాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్సూర్, మణికంఠ, మహబూబ్ బాషా, హుస్సేన్ భాష, జనసేన నాయకులు సుధాకర్ ,రవి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# అభివృద్ధి చూసి ఆర్థికమంత్రి బుగ్గనకు ఆదరించండి

**బేతంచర్ల, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచెర్ల మండల అభివృద్ధిని చూసి ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి కోరారు. శనివారం గుట్టుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మహిళలతో ,వృద్ధులతో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా డోన్ నియోజకవర్గన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి, బేతంచెర్ల పట్టణ అభివృద్ధి గురుకుల పాఠశాల,ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాల,వాటర్ గ్రిడ్ ద్వారా త్రాగునీటి సమస్య పరిష్కరం గురించి ప్రజలకు తెలిపారు. కావున ఎన్నికల్లో బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు,




కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి వైస్ ఎంపీపీ రంగస్వామి, సర్పంచ్ శ్రీరాములు, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ బాబు రెడ్డి, గోర్మన్ కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,భరణి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోంది..

- **ఎస్.పి-95 గ్రూప్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టి.జి భరత్**

**కర్నూలు, ఏప్రిల్ 27 పీపుల్స్ మోటివేషన్):-**

వైసీపీ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. మౌర్య ఇన్‌లోని పరిణయ హాల్‌లో జరిగిన ఎస్.పి-95 గ్రూప్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.పి-95 గ్రూప్ సభ్యులు రానున్న ఎన్నికల్లో టి.జి భరత్‌కు మద్దతు తెలుపుతామని ప్రకటించారు. అనంతరం గ్రూప్ సభ్యులను ఉద్దేశించి టి.జి భరత్ మాట్లాడారు. గత ఎన్నికల్లో ముస్లిం, క్రిస్టియన్ అని కుల, మతాల పేర్లు చెప్పి గెలిచిన వైసీపీ మరోసారి అదే దారిలో గెలవాలని చూస్తోందన్నారు. అయితే ఈ ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు వైసీపీని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. ఐదేళ్లలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పుకోదగ్గ ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో 20 లక్షల




ఉద్యోగాలు వస్తాయన్నారు. కంపెనీలు రాష్ట్రానికి తీసుకొచ్చి కొత్త ఉద్యోగాలు సృష్టిస్తామని చెప్పారు. ఐదేళ్లలో కర్నూల్లో అర్హులకు సంక్షేమ పథకాలు అందలేదన్నారు. అభివృద్ధి సైతం ఏమీ లేదన్నారు. ఇక చేసేదేం లేక వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థిని మార్చేసిందన్నారు. తాము 40 ఏళ్లుగా కర్నూలు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అవకాశం ఇస్తే పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే తనలాంటి సరైన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. కర్నూల్లో తనను గెలిపించి అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎం.సీ.ఆదేప్ప, నాగరాజు, బి.శ్రీనివాసులు ఎల్ల కృష్ణుడు, శ్రీను, నాగన్న ఎస్పీ-95 గ్రూప్ సభ్యులు మరియు టిడిపి నగర ఎస్సీ సెల్ నాయకులు శివ, ఏసన్న, కర్ణ, దినేష్ మహిళా నాయకురాలు శారదమ్మ, నాయకులు విక్రమ్ సింగ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని గెలిపిస్తే మళ్లీ అరాచక పాలనే: కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్






**జోహరాపురంలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం**

**కర్నూలు, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

వైసీపీ ప్రభుత్వం మరోసారి వచ్చిందంటే అరాచక పాలనే ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. జోహరాపురంలోని మాలగేరిలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి పెద్దలు, మహిళలు, యువకులను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు పెన్షన్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, కరెంటు బిల్లుల సమస్యలు టీజీ భరత్‌తో మొరపెట్టుకున్నారు. తమ సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ సరైన నాయకుడు, సరైన ప్రభుత్వం లేకపోతే ప్రజలకు ఇలాంటి సమస్యలు తప్పవన్నారు. ఐదేళ్లపాటు ప్రజలకు ఇబ్బందులు మిగిల్చిన వైసీపీని మళ్లీ ఎన్నుకున్నారంటే ఈ సమస్యలు ఇలాగే పెరిగిపోతాయన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ఈ సమస్యలన్నింటినీ తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాను సేవ చేసేందుకే రాజకీయాల్లో ఉన్నానని.. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టో కంటే 100 రెట్లు తమ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో బాగుందన్నారు. తమ పార్టీ మేనిఫెస్టోను చదివిన ప్రతి ఒక్కరూ బ్రహ్మాండంగా ఉందని స్పందిస్తున్నారని తెలిపారు. ముస్లింలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయరని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలే ముందుకొచ్చి తనకు ఘనంగా స్వాగతం పలికి తప్పకుండా ఓటు వేస్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో ప్రజలు తనను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో అభివృద్ధి కనుమరుగైపోయిందన్నారు. తెలుగుదేశం వస్తే అభివృద్ధికి అడుగులు పడతాయని టీజీ భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, టీడీపీ నేతలు మోహన్, మాధవస్వామి, తిమ్మోజి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తిమ్మప్ప, విజయుడు, రామ్ ప్రతాప్, కౌలుటలయ్య, భాస్కర్, నాగరాజు, ఆవేజ్, అబ్దుల్లా, శాంతమ్మ, చిట్టెమ్మ, అనిత, రఫిక్, శ్రీను, నాయుడు, అస్లాం, అశోక్, సికిందర్, తిరుపతయ్య, బాలస్వామి, జనసేన నేతలు పవన్, తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి మాజీ సర్పంచ్



**కోడుమూరు, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

కోడుమూరు మండలం గోరంట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నక్క పరమేశ్వర నాయుడు శనివారం చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైసీపీలో చేరారు . వారికి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పరమేశ్వర నాయుడు మాట్లాడుతూ కోడుమూరులో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగనన్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి చేరికలు...

- **టిడిపి సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరాం...**



**నంద్యాల, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.ఎం.డి ఫరూక్ కుమారుడు ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో పలువురు నాయకులు శనివారం టిడిపి లో చేరారు. 12 వార్డ్ టీడీపీ ఇంచార్జి గాలి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నవమన్, బాషలీ,మౌలాలి,సలీం, భాష,పెద్ద సలీం,ఇస్మాయిల్, మస్తాన్ హాజీ, మెహబూబ్ చాంద్, పెద్ద మస్తాన్, హుస్సేన్, ఫరూక్, హసీనా, కుంసుంబి, జయమ్మ, రజియా, చాందిని, ఖైరన్ లు చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ టిడిపి సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరామని చెప్పారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో అభ్యర్థి ని గెలిపించుకుంటామని చెప్పారు.

## మద్దిలేటి స్వామి ఆదాయం 7.58 లక్షలు

**బేతంచర్ల, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన శ్రీ మద్దులేటి నరసింహస్వామి వారి దేవస్థానమునకు శనివారం నాడు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు. తద్వారా శ్రీ స్వామివారి సేవాటికెట్లు, లడ్డు ప్రసాదం అమ్మకములు,కేశఖండన టికెట్లు,రూముల అద్దెలు మొదలగు వాటిద్వారా రూ.7,58,605 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో రామాంజనేయులు ఆలయ చైర్మన్ సీతారామ చంద్రులు తెలిపారు.

## సంపద సృష్టించి సంక్షేమం అందించే చంద్రన్న రావాలి :-భూమా అఖిలప్రియ.

**శిరివెళ్ల, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**



అప్పులు చేసి సంక్షేమ పథకాలకు ఖర్చుపెట్టి రాష్ట్రాన్ని ఆర్థికంగా అగాధంలోకి నెట్టే నేతలు కాకుండా సంపద సృష్టించి సంక్షేమం అందించే అనుభవం గల మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు రావాలని ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. మే 13న జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భూమా అఖిలప్రియ గారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఒక్క చాన్స్ ప్లీజ్ అంటూ అడగగానే అవకాశం ఇచ్చి మరి అధికారం ఇస్తే ఆయన ఎమ్మెల్యేలు ఆస్తులను కూడా పేట్టుకోవడం జరిగిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని ఒక్కసారి ఆలోచించి మనం వేసే ఒక్క ఓటు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకి బాటలు వేస్తుందని, అప్పులు చేసి సంక్షేమం చేసే నాయకుడు కాదు, సంపద సృష్టించి మన కాళ్ళ మీద మనం నిలబడి సంపాదించుకునే విధంగా బంగారు బాట వేసే చంద్రన్న ప్రభుత్వం కోసం ఆళ్లగడ్డలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ అందివ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. కులానికి, మతానికి అతీతంగా రాష్ట్ర భవిష్యత్తు కొరకు, భవిష్యత్తు తరాల బంగారు జీవితం కొరకు సైకిల్ గుర్తు కు ఓటు వేద్దాం ఆళ్లగడ్డ నియోజకవర్గ సమగ్రాభివృద్ధిని సాధించుకుందామని భూమా అఖిలప్రియ గారు పిలుపునిచ్చారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం । ఏప్రిల్ । 28 । 2024



## సామేలు కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు



**శ్రీరంగాపూర్ /వనపర్తి, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని నాగసానిపల్లి గ్రామంలో సామెల్ పెబ్బేరు నుండి నాగసానిపల్లికి ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నాగసానిపల్లె సామేలు చనిపోయిన వార్త తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించి తెలంగాణ రాష్ట్రప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది అ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ధైర్యాన్ని చెప్పడం జరిగింది అలాగే నాగసానిపల్లి నివాసి బత్తిని ఆంజనేయులు పరామర్శించారు డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ , శ్రీరంగాపూర్ మండల పార్టీ ప్రెసిడెంట్ రాములు యాదవ్ మండల రైతు సంఘం అధ్యక్షులు రాములు, బహుజన రమేష్, మండల పార్టీ గౌరవ అధ్యక్షులు ఈశ్వరన్న మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భీమన్న రవి శ్రీనివాసులు దేవేందర్ లు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిల నియామకం

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమన్వయంపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారించింది. నామినేషన్ల దాఖలు గడువు ముగియడంతో ప్రచారపర్వాన్ని పరుగెత్తించేలా.. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కోసం సీనియర్ నేతలకు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శనివారం నియోజకవర్గాల వారీగా, పలు డివిజన్లకు సమన్వయకర్తలను నియమించారు. జూబ్లీహిల్స్ కుషేక్‌అబ్దుల్లాసోహైల్‌ను, సికింద్రాబాద్‌కు రాజీవ్‌సాగర్‌ను, అంబర్‌పేటకు దాసోజు శ్రవణ్‌ను, సనత్‌నగర్‌కు వెంకట్‌రెడ్డిని, ముషీరాబద్‌కు పీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండీ సలీమ్‌లను, నాంపల్లికి మహమూద్‌అలీ, ప్రభాకర్‌రావులను, ఖైరతాబాద్‌కు ఎంఎన్ శ్రీనివాస్‌ను నియమించారు.డివిజన్లకు: వెంకటేశ్వరకాలనీ- మన్నె కవితారెడ్డి, ఖైరతాబాద్-మన్నె గోవర్ధన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ - వెంకటేష్, బంజారాహిల్స్ - విప్లవ్‌కుమార్, హిమాయత్‌నగర్-హేమలత, బాబుయాదవ్, సోమాజిగూడ - ఆశిష్ యాదవ్.

## కోమటిరెడ్డిది కోడి దిమాక్

**హరీష్ రావుపై విమర్శల్లో పసలేదు**

**మండిపడ్డ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**కరీంనగర్, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కోడికున్న దిమాక్ కూడా లేదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హౌవులా పనులు అయినా.. వాహలా పనులు అయినా కోమటిరెడ్డితోనే సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హరీశ్‌రావును విమర్శించిన తీరు చాలా బాధాకరమన్నారు. కోమటిరెడ్డి మంత్రి కాగానే కండకావరం పెరిగింది. మంత్రిలాగా మాట్లాడుతలేడు.. మూర్ఖుడిలా మాట్లాడుతున్నాడు. ఆయన మానసిక పరిస్థితి బాగా లేదనిపిస్తుంది. మందు తాగి ప్రెస్ మీట్ పెట్టి హరీశ్‌రావును తిడుతున్నాడు. ఈ రాష్ట్ర మంత్రి వర్గంలోనే సబ్జెక్ట్ లేని సన్నాసి కోమటిరెడ్డి. ఆయన ఒక జోకర్, బ్రోకర్, తాగుబోతు. జూనియర్ అయిన రేవంత్ రెడ్డి కింద పని చేయడం సిగ్గు అనిపిస్తలేదా..? అని పాడి కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఆ దేవుడు కోడికున్న దిమాక్ కూడా కోమటిరెడ్డికి ఇవ్వలేదు. ఆయన మాట్లాడే తీరు, భాష బాగాలేదు. ఏం మాట్లాడుతాడో కూడా తెల్వదు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తామన్న రేవంత్ రెడ్డి.. రాజీనామా లేఖ ఎందుకు ఇవ్వడం లేదు. ఆయన మీద ఆయనకే నమ్మకం లేదా..? లుచ్చా మాటలు చెప్పాలి.. ఓట్లు దండుకోవాలనేది రేవంత్ ఎ÷-లాన్. రేవంత్ మీద నమ్మకం లేకనే హరీశ్ సవాల్ విసిరిండు. రేవంత్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. ఆరు గ్యారెంటీలు అమలు చేశానని అసెంబ్లీలో, పలు బహిరంగ సభల్లో రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ ఇది అబద్ధం. కర్ర కాల్చి వాత పెడితేనే కాంగ్రెస్ హామీలన్నీ అమలు అవుతాయన్నారు కౌశిక్ రెడ్డి. కోమటిరెడ్డికి సవాల్ విసరుతున్నా.. మీరు ఏ ఫార్మాట్‌లో అడిగితే ఆ ఫార్మాట్‌లో హరీశ్‌రావుతో రాజీనామా చేయిస్తా.. ఆ బాధ్యత నాది. మరి నువ్వు రేవంత్ రెడ్డిని కూడా అదే ఫార్మాట్‌లో రాజీనామా చేయించే బాధ్యత తీసుకుంటావా..? రేవంత్ మాటలు విని అసెంబ్లీ ఎన్నికల్లో మోసపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోసపోవద్దు అని పాడి కౌశిక్ రెడ్డి సూచించారు.

## సోషల్ మీడియాలోకి కెసిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోషల్ మీడియాలోకి ప్రవేశించారు. శనివారమే ఎక్స్ ఖాతా తెరిచిన కేసీఆర్.. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ ట్వీట్లు చేస్తున్నారు. మహబూబ్ నగర్ పర్యటనలో ఉన్న కేసీఆర్ కరెంట్ కోతలపై ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట క్రితం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండుసార్లు కరెంటు పోయింది. ప్రతిరోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నారు.

# జగన్ విధ్వంస పాలనతో అన్నీ వ్యవస్థలను నాశనం చేసాడు





- **రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలన్న ఎన్డిఏ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉంది**
- **జొన్నగిరి గ్రామంలో పత్తికొండ అసెంబ్లీ టిడిపి అభ్యర్థితో కలిసి ఎన్నికల ప్రచారంలో కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు**

**తుగ్గలి/ పత్తికొండ, ఏప్రిల్ 27 (పీపుల్స్ మోటివేషన్):-**

జగన్ విధ్వంస పాలనతో అన్ని వ్యవస్థలను సర్వ నాశనం చేసాడని కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు మండిపడ్డారు..కర్నూలు జిల్లా తుగ్గలి మండలం లోని జొన్నగిరి గ్రామంలో పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కే.ఈ శ్యామ్ కుమార్ తో కలిసి నాగరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సంధర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ తన సైకో తనంతో అన్ని వర్గాల ప్రజలను కష్టాలోకి నెట్టేసారని ఆరోపించారు.. సొంత కుటుంబాన్ని పాలించలేని జగన్ కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు..తుగ్లక్ జగన్ ను గద్దె దింపేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు.. రాష్ట్రం అబివృద్ధి చెందాలన్న , అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలన్న ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్న నాగరాజు.. రెండు ఓట్లను సైకిల్ కి వేసి ఎంపీ గా తనకు, ఎమ్మెల్యే గా శ్యామ్ కుమారును గెలిపిస్తే ఇద్దరం కలిసి పత్తికొండ అభివృద్ధి కి కృషి చేస్తామని నాగరాజు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు, మాజీ జెట్పీటీసీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, తుగ్గలి నాగేంద్ర, జొన్నగిరి టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

**అమరావతి,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ):**

ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు రంగు రంగుల హామీలతో ముందుకు వచ్చేవారు. కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామని అన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేదామని చాలామంది నా మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా. ప్రజలు ఈ తేడా గమనించాలి. నాయకుడిని నమ్మి ప్రజలు ఓటేస్తారు. లీడర్‌షిప్ అంటే చెప్పిన ప్రతీ మాట అమలు చేస్తూ ముందుకు వెళ్లడమేనని అన్నారు. నా పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశాం. చదివించా లని ఉన్నా.. చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశా. నేను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశా. పేదలకు సంక్షేమం అందించాం. అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హామీ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా?. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసింది. రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారు. సున్నా వడ్డీని ఎగ్గొట్టారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ కడతానంటూ అబద్దాలు చెప్పారు. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. సాధ్యంకాని హామీలిచ్చి చంద్రబాబు చేసింది మోసం కాదా? విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని అన్నారు. మొట్టమొదటిసారిగా సామాజిక న్యాయం అమలు అవుతోంది. సామాజిక న్యాయం మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. చట్టం అమలు చేసి 50 శాతం రిజర్వేషన్లతో నామినేటెడ్ పదవులు ఇచ్చామని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పదవులిచ్చాం. 60 శాతం మంత్రి పదవులు పేద విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడితే మంచి ఉద్యోగాలు వస్తాయి. గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యం చేసి చూపించాం. పంటల కొనుగోలులో దళారుల వ్యవస్థ లేకుండా చేశామని అన్నారు. మేం ఇచ్చిన హామీలను ఎంతో నిష్టగా అమలు చేశాం. ఎక్కడా లంచాల ప్రస్తావన లేకుండా డీబీటీ ద్వారా సంక్షేమం అందించాం. 2014-19 మధ్య 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. గత 58 నెలల్లో 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, ఫీజు రియంబర్స్‌మెంట్, గోరుముద్ద, ఈ పథకాలన్నీ ఆపడం ఎవరి చేత కాదు. జగన్ ఎంతో కష్టపడితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయి. వీటిని ఆపడం, తొలగించడం ఎవరి వల్ల కాదు. చంద్రబాబు చెబుతున్న పథకాలను లక్షా 21 వేల కోట్ల రూపాయలు అవసరం. మనం అమలు చేస్తున్న పథకాలకు ఏడాదికి 29 వేల 100 కోట్లు ఖర్చు చేయాల్సిందే. అంటే.. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ 10 హామీలకు మన సంక్షేమ పథకాల కలిపి అమలు అమలు చేయాలంటే కచ్చితంగా అక్షరాల లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరి ఇది ఎలా సాధ్యం?.. మాట్లాడితే చంద్రబాబు సంపద సృష్టిస్తానంటారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో సంపద సృష్టిని పరిశీలిస్తే.. ప్రతీ ఏడాదిలోనూ రెవెన్యూ లోటే కనిపించింది. మరి ఎక్కడ సృష్టించారు? తాను సంపద సృష్టించానని చంద్రబాబు సిగ్గు లేకుండా ఎలా చెప్పుకుంటున్నారు? అని సీఎం జగన్ నిలదీశారు. సమర్థవంతమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదు. 2014-19 చంద్రబాబు పాలనలో అప్పులు భారీగా పెరిగాయి. చంద్రబాబు హయాంలో అప్పులు 21.8 శాతం పెరిగాయి. మా పాలనలో అప్పులు కేవలం 12.13 శాతానికి పరిమితమైంది. రెండేళ్లలో కోవిడ్ పరిస్థితులతో ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు అమలు చేశాం. చంద్రబాబు హయాంలో 4.47 శాతం జీఎస్ డీపీ ఉంటే మన హయాంలో 4.83 శాతం జీఎస్ డీపీ ఉంది. ట్యాక్స్‌లు వేసి బాదేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. అది కూడా చూద్దాం. చంద్రబాబు హయాంలో పన్నుల భారం 6.57 శాతం అయితే జగన్ హయాంలో 6.35 శాతం. అన్నింటికీ లెక్కలు ఉన్నాయి. జగన్ ఎప్పుడు అబద్ధాలు ఆడడు. జగన్ ఎప్పుడూ మోసం చేయడు. పేదలను ప్రేమించి, అభిమానించే విషయంలో మేనిఫెస్టోలో పెట్టినా.. పెట్టకపోయినా జగన్ వేసిన అడుగులు రాష్ట్రంలో ఎవరూ వేయలేరు. అవకాశం, వెసులుబాటు ఏమాత్రం ఉన్నా కూడా జగన్ పేదవాళ్ల కోసం అడుగులు వేస్తాడు. పేదవాళ్లు మంచి చేసే విషయంలో జగన్‌కు ఉన్న ప్రేమ మరెవరికీ ఉండదు.. ఉండబోదు. జగన్‌కు మనసు ఉంది. కల్మషం లేదు. పెన్షన్ల విషయంలో అవ్వాతాతల మీద చూపించిన ప్రేమ చరిత్రలో ఎవరూ చూపించలేదని అన్నారు. ఇకపోతే రెండు పేజీలతో కూడిన మేనిఫెస్టోను సీఎం జగన్ విడుదల చేశారు. ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల విస్తరణ.. 9 ముఖ్యమైన హామీలతో కూడిన వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టో చదివి వినిపించారు. రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 దాకా పెంపు(2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో రూ.250 పెంచుతాం) 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ తప్ప మరొకటి లేదన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు. వైఎస్సార్ చేయూత పథకం 4 విడతల్లో రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు. అమ్మ ఒడి రెండు వేలకు పెంచుతాం. రూ. 17వేలు చేస్తాం. తల్లుల చేతికి రూ.15 వేలు అందిస్తాం అన్నారు. రాబోయే ఐదేళ్లలో వైద్యంపై స్పెషల్ ఫోకస్ పెడతామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం కొనసాగింపు.. నాలుగు దఫాల్లో రూ.60 వేల నుంచి రూ.లక్షా 20వేలకు పెంచుతామని అన్నారు. నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు. వైస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు, మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ.50 వేలు అందజేత, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం, ఆటోలకు ట్యాక్సీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ. ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ.50 వేలు వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతాం వంటి హామీలను పొందుపర్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించామన్నారు. 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా.. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. అది చేసి చూపించి ప్రజలకు దగ్గరకు వెళ్తున్నా అని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో నవరత్నాల పేరిట మేనిఫెస్టోను విడుదల చేశామని సీఎం జగన్ అన్నారు. 99 శాతం హామీలు నెరవేర్చామన్నారు. డీబీటీ ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో రూ.2.68 లక్షల కోట్లు జమ చేశామన్నారు. నాన్ డీబీటీ లబ్దిదారుల ఖాతాల్లో రూ.1.78 లక్షల కోట్లు, అమ్మఒడి పథకం ద్వారా రూ.26,067 కోట్లు, జగనన్న వసతి దీవెన పథకం ద్వారా రూ.12,609 కోట్లు, వైఎస్సార్ భరోసా కోసం రూ.34,378 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2019 నాటి టీడీపీ మేనిఫెస్టో కాపీని చూపిస్తూ జగన్ విమర్శల వర్షం కురిపించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అలవికాని హామీలను చెబుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని జగన్ మండిపడ్డారు.